నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం మార్చి 15, 2025

పోలీసుల అదుపులో కిలాడి లేడి..!

నవతెలంగాణ-వరంగల్

డ్రగ్స్‌కు బానిసైనా ఓ కిలాడి లేడీ తనతో పాటు మరికొందరితో ఓ ముఠాగా ఏర్పడి నగరంలో వ్యభిచారం నడుపుతున్న ఉదాంతం సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. బాలికలు పాఠశాలకు వెళ్లే వచ్చే క్రమంలో వారిలో మాటలు కలిపి చనువుగా ఉంటూ వారికి తెలియకుండా డ్రగ్స్ ఇచ్చి స్పృహ కోల్పోయిన తర్వాత వారిని అత్యాచారం చేస్తున్న ఘటన మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. హన్మకొండ జిల్లా దామెర మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఆ లేడీ వరంగల్ నగరంలో కొంతకాలంగా నివాసం ఉంటునట్లు తెలుస్తుంది. రెండ్రోజుల క్రితం బాలిక తప్పిపోవడంతో బాలిక తల్లిదండ్రులు మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇంటికి తిరిగి వచ్చిన ఆ బాలికను పోలీసులు ప్రశ్నించారు. దాంతో ఖిలాడి లేడీ బాగోతం ఒక్కొక్కటిగ బయటపడింది. తనను ఓ మహిళా కిడ్నాప్ చేసి తీసుకెళ్లిందని ఆ తర్వాత తను స్పృహ కోల్పోయానని ఆ తర్వాత తనకేం జరిగిందో గుర్తుకు లేదని, స్పృహలోకి వచ్చిన తర్వాత తనని కొందరు వదిలేసి వెళ్లారని భాడితురాలు తెలిపింది. దాంతో పోలీసులు ఆ బాలికకు వైద్య పరీక్షలు చేయించారు. డ్రగ్స్ ఇచ్చి అమ్మాయిని హత్యాచారం చేసినట్లు నిర్ధారించారు. ఆ బాలిక ఇచ్చిన సమాచారం మేరకు దర్యాప్తు చేపట్టి పోలీసులు లేడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితురాలు ఎవరు, ఆ ముఠా సభ్యులు ఎవరు అనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కెనాల్‌లో పడి వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని హాట్యాతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంట తండాకు చెందిన బాదావత్ నేజీ (78) శుక్రవారం సాయంత్రం సుమారు 6గంటల ప్రాంతంలో ఎస్సారెస్పీ కెనాల్ కాలువలో పడి మృతి చెందింది. మృతురాలి కుమారుడు బాదావత్ చంద్రు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆయన వివరాల ప్రకారం. తన తల్లి ఈ నెల 13న (గురువారం) సాయంత్రం ఎస్సారెస్పీ కాలువలో బట్టలు ఉతుకేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి కొట్టుకుపోయినదని 14(శుక్రవారం)న ఉదయం సుమారు 7:30 గంటల ప్రాంతంలో నెక్కొండ మండలం లోని బొల్లికొండ తండా సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ కాలువలో పైకి తేలి కనిపించినదని పర్వతగిరి పోలీసులు తెలిపారు.



దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి దూడల మల్లికార్జునస్వామి పునర్నిర్మాణం కోసం వర్ధన్నపేట మండలంలోని పంథినికి చెందిన కీ.శేలు కల్లెపు అశోక్‌కుమార్ జ్ఞాపకార్థం, భార్య సరళ కుమారుడు, కోడలు కల్లెపు సదానందం-రోజారాణి (ప్రస్తుతం పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామపంచాయతీ కార్యదర్శి) దంపతులు వారి కుమారులు శబరినాథ్‌గౌడ్, శ్రీరామ్‌గౌడ్ కూతురు లక్ష్మీప్రియ రూ.21,116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.



పశువుల అక్రమ రవాణా, గంజాయి నిర్మూలనపై కఠిన చర్యలు

ములుగు డీఎస్పీ నలువాల రవీందర్

నవతెలంగాణ- ములుగు

పశువుల అక్రమ రవాణాపై, గంజాయి నిర్మూలనపై కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ శుక్రవారం అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పీ ఉత్తర్వుల మేరకు ములుగు సబ్-డివిజన్ లో పశువుల అక్రమ రవాణాకు, గంజాయి నిర్మూలనకు అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారని డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై ములుగు సబ్-డివిజన్‌లో 30 కేసులు నమోదు చేసి 296 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగిందన్నారు. ఈ 30కేసులలో 85 మంది నేరస్తులను అరెస్టు చేశామని,2025లో జనవరి 1 నుండి నేటి వరకు అక్రమంగా పశువులను తరలిస్తున్న ఒక నేరస్థునిపై 1కేసు నమోదు చేసి (01) నేరస్తుడిని అరెస్టు చేసినట్టు తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించి ములుగు సబ్-డివిజన్‌లో 2024 సంవత్సరంలో మొత్తం 04 కేసులు నమోదు చేసి 1,09,242 విలువ కలిగిన 11.413 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ఈ 04 కేసులలో మొత్తం 09 మంది నేరస్తులు పాల్గొనగా 06 మంది నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. గంజాయి నిర్మూలన కోసం "యాంటీ డ్రగ్ వారియర్స్" పేరుతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు.ములుగు సబ్-డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం సమర్థవంతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులను ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ పి అభినందించడం జరిగిందన్నారు.

జగదీశ్వర్‌రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేశ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

నిండు శాసనసభలో సభాపతిని అవమానించేలా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి వెంటనే శాసన సభాదిపతికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి రాష్ట్ర ప్రజలకు సామాజిక న్యాయం ,పదేళ్ల అధికారంలో ఉండి బిఆర్ఎస్ చేయని ప్రజా సంక్షేమం అభివృద్ధి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రజా పాలనను చూసి ఓర్వలేకనే మాట్లాడారని విమర్శించారు. తెలంగాణలో బిఆర్ఎస్ చిరుణామానే లేకుండా పోతుందేమో అనే ఫ్రస్టేషన్‌లో ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి నిండు అసెంబ్లీలో సభాపతిని కుల,డబ్బు దురహంకారంతో అవమానించేలా మాట్లాడందారుణమన్నారు.దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి శాసనసభాపతికి భేషరతుగా బహిరంగ క్షేమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్

నవతెలంగాణ-జఫర్‌గడ్

రాష్ట్రంలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో యాకన్న రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యార్థులకు అండగా ఎస్ఎఫ్ఐ ఎప్పుడు ఉంటుందని స్పష్టం చేశారు. పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేసిన తర్వాతనే స్టేషన్‌ఘన్‌పూర్‌లో ముఖ్యమంత్రి అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు శ్రీకాంత్, హరీష్‌పవన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

15నుంచి 19వరకు ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దూడల మల్లిఖార్జునస్వామి ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు నేటి నుండి 19వరకు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 15న (శని వారం) గ్రామదేవతల పూజ,శిలా మూర్తుల అభిషేకం, గ్రామోత్సవం 16న ధ్వారతోరణ ధ్వజ స్తంభ ఆరాధన, క్షీరాధివాసం, జలాధివాసం17న శిలా మూర్తుల ప్రతిష్టలు, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన 18న ఎల్లమ్మతల్లికి వనబోనాల సమర్పణ 19న స్వామివారి దర్శనాలు, నివేదన, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రాయపర్తి రామాలయం సన్నూరు వేంకటేశ్వర స్వామి ప్రధాన అర్చకులు శ్రీ ఆరుట్ల వేంకట రంగాచార్య స్వామి తెలిపారు.మండలం లోని అన్ని గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ఛైర్మన్ బెల్లం రాధిక రాజు కోరారు.

ఘనంగా హోలీ సంబురాలు







వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో సీపీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే 'నాయిని'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో శుక్రవారం పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ నేతృత్వంలో హోలీ సంబురాలు జరిగాయి. పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్‌కు అధికారులు, సిబ్బంది రంగులు పూసి హోలీ సంబురాలు ప్రారంభించారు. ఈ సంబురాల్లో డిసిపిలు, ట్రైనీ ఐపిఎస్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తీన్మార్ స్టెప్పులతో అదుర్స్..

పోలీసు కమిషనరల్ సన్‌ప్రీత్‌సింగ్ హోలీ సంబురాల్లో బ్యాండు వాయిస్తూ తీన్మార్ స్టెప్పులు వేసి అలరించారు. డిజె టిల్లు పాటలకు పోలీసు కమిషనర్ నృత్యం చేయడం సంబురాల్లో కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్, ఏఎస్పీ మనన్‌భట్, అదనపు డిసిపి సురేష్‌కుమార్‌తోపాటు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, ఆర్‌ఐలు, ఆర్ఎస్‌ఐలు, ఇంతర పోలీసు సిబ్బంది, పోలీసు అధికారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కమిషనరేట్‌లో ఎమ్మెల్యే 'నాయిని'

వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట వరంగల్ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ నాయకులు ఇవి శ్రీనివాసరావు తదితరులున్నారు.

వరంగల్ : వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన కుటుంబ సభ్యుల సమేతంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పలు శాఖల జిల్లా అధికారులు, టీజీఓ, టీఎన్జీఓస్, తదితర సంఘాలు, తోటి ఉద్యోగస్తులతో కలిసికలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈవి శ్రీనివాస్, నగర ప్రముఖులు కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి హెూలీ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహజమైన రంగులను వినియోగించినందుకు అభినందించారు. వేడుకలో కలెక్టర్ కూతురు శ్రీయాన్షి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీయాన్షి అందరికి కుంకుమ తిలకం పెట్టి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు, టీజీవో, టీఎన్జీఓ స్ సంఘాల ప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు హోలీ సంబురాల్లోఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఉల్లాసంగా జరుపుకున్నారు. జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, డిపిఆర్ ఓ ఆయూబ్ అలీ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్‌రావు, రాష్ట్ర కార్యదర్శి కిరణ్మయి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, టీ ఎన్జీఓస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, హేమ నాయక్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో...

హోలీ పండుగను పురస్కరించుకొని బల్దియా కమిషనర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం హోలీ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే కుటుంబ సభ్యులు, అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అధికారులు సిబ్బంది కమిషనర్‌కు హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు రవికుమార్, శ్రీనివాస్, డిఈలు రంగారావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



పర్వతగిరి : మండలంలోని అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలు శాంతియుతంగా ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని దేవిలాల్‌తండాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ నివాసంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పర్వతగిరి మాజీ ఎంపిటిసి బొట్ల మహేంద్ర ఆధ్వర్యంలో స్థానిక మహిళలు ఒకరినొకరు రంగులు జల్లుకొని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామా శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు వివిధ హోదాల్లో పని చేస్తున్న మండల పార్టీ అధ్యక్షులతో కలిసి హోలీ సంబరాలు చేసుకుంటూ రాబోయే రోజుల్లో ఇలాంటి సంబరాలు ప్రజా ప్రభుత్వంలో మరెన్నో జరుపుకోవాలని శ్రీనివాస్ నాయక్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.



నెక్కొండ :మండలంలో హోలీ వేడుకలను యువత, చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ రంగులతో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా వేడుకల్లో యువత, మహిళలు, చిన్నారులు, పెద్దలు వేడుకల్లో పాల్గొని రంగులు చల్లుకొని ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ప్రకృతి సహజంగా పొందిన రంగులతో యువత వేడుకల్లో పాల్గొని తమ స్నేహ భావాన్ని వేలువరించారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలి

నవతెలంగాణ-నర్సంపేట



ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలని భూపోరాట కమిటీ బాధ్యులు మంద ప్రకాష్‌బాబు కోరారు. భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ పట్టణంలోని సర్వే నెంబర్ 121 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి వ్యాపార సముదాయన్ని నిర్మాణం చేస్తున్నాడన్నారు. అక్రమ నిర్మాణంపై తహసిల్దార్‌కు ఫిర్యాదు చేయగా నిలుపుదల చేశారని తెలిపారు. సెలవు దినాలు, రాత్రి వేళలలో నిర్మాణ పనులు సాగిస్తున్నారని తెలిపారు. ఈ సర్వే నెంబర్‌లో 4.06ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాలని, పేదలకు ఇండ్ల స్థలాలకు కేటాయించాలని భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపట్టామని తెలిపారు. గుడిసెలు వేసిన పేదలపై కేసులు పెట్టిన అధికారులు నేడు భవనాల నిర్మాణం చేస్తున్నా సరైన చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు ఏంటాని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను నిలిపివేసి ప్రభుత్వ భూమిని రక్షించాలన్నారు. చట్టానికి విరుద్ధంగా నిర్మాణం చేస్తున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వేలుగొండ రాజు, గనిపాక సంజీవ, ఈదుల స్వామి, మాదాసి స్వామి, మాదాసి కృష్ణ, బొచ్చు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాంరాంచందర్ మాదిగ, మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా చేపట్టిన దీక్షకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 30ఏళ్ల పోరాటం తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయమని,రాష్ట్రాలు ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ చేయవచ్చు అని తీర్పు ఇచ్చినప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయడం లేదని విమర్శించారు. మాదిగలకు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా నాయకులు రాం రాంచందర్ మాదిగ, మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాలల ఒత్తిడికి తలొగ్గి వెంటనే డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశారని,గ్రూప్-4 నియామకాలు, ఇప్పుడు గ్రూప్-1 గ్రూప్-2 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌లాగే మిగతా ఉద్యోగాల భర్తకి ఉన్నపలంగా రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా నియామకాలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మాలల ఒత్తిడికి తలకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నియమకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, అక్కల రాజయ్య మాదిగ, అంబాల సారయ్య మాదిగ, బేడ బుడగ జంగం మండల అధ్యక్షులు తూర్పటి రాజు, రాములు, మచ్చ సారయ్య మాదిగ,మచ్చ పైడి మాదిగ పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ చేస్తున్న నిరసన కార్యక్రమంలో శుక్రవారం పలికిన ఏకలవ్య సంఘం మండల నాయకులు సుల్తాన్ సుధాకర్ పాల్గొని మద్దతు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నియమకాలను నిలిపివేసి వర్గీకరణ అయ్యే వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం మండల నాయకులు సుల్తాన్ సుధాకర్, సుల్తాన్ పున్నం, సుల్తాన్ సామెల్‌తో పాటు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాదిగ, యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ నాయకులు బెల్లంపల్లి మల్లేష్, లింగాల కోటయ్య, చింతకుంట్ల రాము .లింగాల సుశాంత్, తాళ్లపల్లి రమేష్, చింతకుంట్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

దీన్ దయాల్ స్పర్శ్ యోజన స్కాలర్‌షిప్‌కు 'విజ్‌డమ్' విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నర్సంపేట



దీన్ దయాల్ స్పర్శ్ యోజన పోస్టల్ స్కాలర్‌షిప్‌కు విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైయ్యారు. జాతీయ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాల్ స్పర్శ్ యోజన స్కాలర్‌షిప్‌కు పోటి నిర్వహించారు. విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు స్పందన, మామిడాల యశ్వంత్, 7వ తరగతికి చెందిన అసద్, షహజాద్, కొప్పు యశ్వంత్, సుశాంత్, రాజు, భవ్యశ్రీ, రిషిత జిల్లా స్థాయిలో వివిధ అంశాల్లో ఉత్తమ ప్రాజెక్టులను సమర్పించగా ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైయ్యారని పాఠశాల డైరెక్టర్ ఎస్‌డీ.జావెద్ తెలిపారు. విద్యా సంవత్సరానికి నెలకు రూ.500 చొప్పున రూ.6000లు స్కాలర్‌షిప్‌ను అందజేశామని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుచేందర్‌రావు చెప్పారు. ప్రతి సంవత్సరం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికకావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల ప్రకాష్, పోస్టల్ ఉద్యోగి అశోక్, గైడ్ టీచర్ రవీందర్ పాల్గొన్నారు.

వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

హోలీ పండుగ రోజు మైలారంలో విషాదఛాయలు

నవతెలంగాణ-రాయపర్తి



చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎస్సై కొంగ శ్రావణ్‌కుమార్ కథనం మేరకు.. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బాధ వెంకన్న (39)కుల వృత్తి చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. మృతునికి భార్య అనిత కుమారులు వాసు, వరుణ్ కలరు. ఈ క్రమంలో గురువారం రాత్రి గ్రామ శివారులోని చెరువులో (సర్వాలకుంట) తోటి మిత్రులతో కలిసి చేపల వేటకు వెళ్లాడు. చెరువులో చేపల వల వేసి బయటకు వచ్చే క్రమంలో వల చుట్టుకొని నీళ్లలో మునిగిపోయాడు. ఒడ్డుకు వచ్చిన మిత్రులు కొంత సమయం తర్వాత వెంకన్న లేడని గుర్తించారు. చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా వెంకన్న మతదేహం లభించింది అని వివరించారు. మృతుని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి పండగ రోజున అకాలమరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి వెంకన్న భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పదవేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు.

5వ రోజు చేరుకున్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నిరసన దీక్షలు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం 5వ రోజు కు చేరుకున్నాయి. దీక్ష శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడానికి నిరసిస్తూ నడుస్తున్న అసెంబ్లీలో సంపూర్ణ ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలు నేటితో ఐదో రోజుకు చేరుకున్నాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని నిరసిస్తూ హోలీ సందర్భంగా దీక్షలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కొడారి సాంబయ్య మాదిగ, ములుగు జిల్లా ఎంఎస్పి పార్టీ ఉపాధ్యక్షులు మరాటీ రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ, బ్యాండు కళాకారుల జిల్లా గౌరవ అధ్యక్షులు పైడి బాబు మాదిగ, ములుగు మండల ఎమ్మెస్పీ పార్ట అధ్యక్షులు దూడపాక రాజు మాదిగ, ఇనుముల కుమార్ మాదిగ, మాదిగ కుమ్మరి రాజు మాదిగ, రాజేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఊరు చుట్టూ చెరువులు.. చేపలే కరువు ?

పాత లెక్కలు తేల్చాలి : ఆయకట్టు రైతులు

రేపు చేపల చెరువుల వేలం

నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధి బోర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో 5 చెరువులు ఉన్నాయి. గతంలో ఈ చెరువుల్లో చేపలు పెంచగా గ్రామస్తులకు కేవలం రూ.100కే కిలో ఇచ్చేవారు. 2024లో చేపల చెరువుల వేలం వేయలేదు. దీంతో ప్రస్తుతం చెరువుల్లో చేపలు లేక బయట నుండి వ్యాపారులు వచ్చి రూ.200 కిలో అమ్ముతున్నారు. దీంతో చేపలు తినేవారిపై ఆర్థిక భారం పడుతోంది. గతంలో గ్రామపంచాయతీ పరిధి చెరువుల్లో చేపలు పెంచగా గుత్తేదారులు (చేపల పెంపకం దారులు) వేలం ద్వారా చెరువులు దక్కించుకుని చేపలు పెంచారు. ఆ చేపల చెరువుల ద్వారా వచ్చిన లక్షలాది రూపాయలు ఎవరి వద్ద ఉన్నాయో చెప్పాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఆ డబ్బులు గ్రామ ప్రజల సమక్షంలో అప్పజెప్పాలని కోరుతున్నారు. అదేవిదంగా రాబోయే వర్షాకాలంలో చేపలు పెంచేందుకు 16న ఆదివారం గామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వేలం నిర్వహించనున్నారు. ఆ సమయం వరకు పాత డబ్బులు ఎవరి వద్ద ఉన్నా తీసుకురావాలని, ఎవరు అయితే చేపలు పెంచుటకు ముందుకొస్తారో వేలంకు హాజరుకావాలని గ్రామపంచాయతీ చెరువుల ఆయ కట్టు రైతులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
2
శనివారం | మార్చి 15, 2025 | www.navatelangana.com

కేయూ ఎస్ఐకి కాంగ్రెస్ నాయకుల సన్మానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రూప్ -1 ఎగ్జామ్ లో 505 మార్కులు సాధించిన కేయూ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మాధవ్‌ను టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ వైస్ చైర్మన్ హసన్‌పర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి కాజీపేట మండల అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సంతోష్, ఐలయ్య, గుడిశాల సంధ్య అర్జున్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామంలోని పెద్దమ్మ తల్లిని శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతు పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంత సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కొప్పుల గ్రామ అభివద్ధికి తన వంతుగ సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్య కిడ్నీ సెంటర్‌లో ఉచిత కన్సల్టెన్సీ

నవతెలంగాణ-దామెర

హనుమకొండలోని కూడా ఆఫీస్ ఎదురుగా గల ముత్య కిడ్నీసెంటర్‌లో ఈనెల 16న ఆదివారం ఉచిత కన్సల్టెన్సీని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మన్నెం శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ బచ్చు కృష్ణ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో ఉచిత కన్సల్టేషన్, సీరం క్రియేటినిన్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్, కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్,షుగర్, బ్లడ్ ప్రెషర్ చెకప్, కేయూ బి స్కాన్ మొదలైనవి స్కాన్ టెస్టులను అందిస్తూ మూత్రపిండాల పరీక్షలు చేస్తున్నామని దీనిని కిడ్నీ పేషెంట్లు అందరూ వినియోగించుకోవాలని వారు కోరారు.

ఉత్సవ కమిటీకి ఎమ్మెల్యే సన్మానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎర్రగుట్టు గుట్ట దేవస్థానం బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ ధర్మకర్తలను శుక్రవారం ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు శాలువాతో సత్కరించారు. శ్రీ ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా హసన్‌పర్తి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆల యంలో ఎర్రగట్టుగుట్ట బ్రహ్మోత్సవాలకు వెళ్లే స్వామివారి రథాన్ని ఎమ్మెల్యే పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ వెంకట స్వామి, ధర్మకర్తలు కనపర్తి రాజు, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట్రామ్ నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, వీరమల్ల రంజిత్ రెడ్డి, చల్ల అమరేందర్ రెడ్డి, మారుపాటి వంశీ రెడ్డి, మదన్ గౌడ్,రామకష్ణ, సంపత్, చంటి, రవీందర్, ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరదాల సంబరాల హోలీ

నవతెలంగాణ-దామెర

దామర మండలంలోని ఒగ్లాపూర్, ఊరుగొండ, దామెర, వెంకటాపూర్, సింగరాజుపల్లి, తక్కలపాడు, దమ్మన్నపేట,సీతారాంపురం మొదలైన అన్ని గ్రామాలలో ప్రజలు హెూలీ పండుగను ఆనందోత్సవాలతో రంగులను చల్లుకొని చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా మహిళలు అనే భేదభావం లేకుండా కేరింతలతో హెూలీ వేడుకలు జరుపుకున్నారు. గ్రామాలలోని వివిధ పార్టీల నాయకులు సైతం పాల్గొని ఆనందంగా జరుపుకున్నారు.

శాయంపేటలో ....



శాయంపేట : మండలంలోని అన్ని గ్రామాల్లో హోళీ వే డుకలు ఘనంగ నిర్వహించుకు న్నారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద, యువతీ యువకులు ఒక రిమీద ఒకరు రంగులు చల్లుకొ ని సంబరాలు చేసుకున్నారు మండల కేంద్రంలోని ఉపాధి హామీ పని దగ్గర ఉపాధి కూలీలు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఫీల్డ్ అసిస్టెంట్ రేణికుంట్ల సదయ్య, మారెపల్లి సుధాకర్, కోడెపాక స్వరూప, మారెపల్లి రజిత, దైనంపల్లి సుమన్, మాణిక్యం, అనూష, భాగ్య, కూలీలు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య పరిరక్షణకై సైకిల్‌యాత్ర



నవతెలంగాణ-లింగాలఘణపురం

జీవ వైవిధ్య పరిరక్షణ కోసం రెండో విడత సైకిల్ యాత్ర మండల కేంద్రం నుండి కొత్తపల్లి, వనపర్తి, వడిచర్ల, నవాబుపేట, పటేల్‌గూడెం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సామాజిక సేవ కార్యకర్త చెన్నూరు మల్లేశం మాట్లాడుతూ అభివద్ధి చెందిన చెందుతున్న దేశాలు నాణానికి ఒకవైపు అభివద్ధి మరోవైపు కాలుష్యం అన్నట్టుగా ఉన్న ఈ తరుణంలో ఆనాటి ప్రకతిని జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మన పూర్వీ కులు మనకు ఇచ్చిన ప్రకతిని రాబోయే భావితరాలకు అందించాలని కోరారు. ఈ యాత్రలో బర్ల గిరిబాబు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం, మబ్బు మల్లేశం, ఆకుల రవి, బొంకూరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రానికి చెందిన బాసాని కైలాసం కనకలక్ష్మి, బాసాని రమాదేవి జ్ఞాపకార్థం తెలంగాణ రాష్ట్ర వినిమం వేజేస్ అడ్వైజరీ మెంబర్ బాసాని చంద్రప్రకాష్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవికాలం నేపథ్యంలో ప్రజలకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ముందుకు వచ్చి ఈ వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు











నవతెలంగాణ-సుబేదారి

ఇంద్ర ధనస్సే భువికి దిగివచ్చిందా ? అనేలా ఊరువాడా సప్తవర్ణశోభితమయ్యాయి. నేలంతా రంగులపంట పండింది. తంగేడుపూలరంగు తనువును పులకింప చేస్తే... మోదుగుపూలరంగు మోముపై విరిసింది. ఎక్కడ చూసినా పిల్లల కేరింతలు, యువకులఆటపాటలు, పెద్దల ఆనందోత్సాహాల నడుమ రంగుల పండుగ జరిగింది. ఊరువాడరంగులు పులుముకున్నాయి. శుక్రవారం హోలీ సందర్భంగా గ్రామాలన్నీ వర్ణరంజితమయ్యాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జిల్లా వ్యాప్తంగా హోలీ ఉత్సవాలు నిర్వహించారు. తారతమ్యబేధం లేకుండా అంతా కలిసి సంబరాలు జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనందడోలికల్లో మునిగి తేలారు. పట్టణ, నగరాల్లో హోలీ సంబరాలు కోలాహలంగా కొనసాగాయి. హోలీని పురస్కరించుకుని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికి ఉత్సాహాన్ని ఇచ్చే రంగుల కేళి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి కాముడి దహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ హోలీ సంబరాల్లో జిల్లా పాలన, పోలీసు అధికారులు, ప్రజా ప్రజాప్రతినిధులు పరస్పరం రంగులు చల్లుకుని హోలీ వేడుకలను జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తన క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, టీజీవో ప్రతినిధులు, అధికారులతో కలిసి హెూలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు గౌరవనీయులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి స్వీట్స్ అందజేసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఉద్యోగులతో కలిసి హెూలీ సంబరాల్లో పాల్గొని, శుభాకాంక్షలు అందజేశారు.

ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక49 డివిజన్ కార్పొ రేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, హనుమకొండ టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, యం. కిరణ్మయి, శ్రీప్రియ, పవిత్ర, శ్రీ లక్ష్మి, హేమలత, ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, అప్పయ్య నవీన్ కుమార్, కోల రాజేష్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, రఘుపతి రెడ్డి, వాసం శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రావు, వినోద్, సంతోష్, సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయినికి టిఎన్‌జిఓస్ శుభాకాంక్షలు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికు టిఎన్‌జిఓస్‌లు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హనుమ కొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకులరాజేందర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యేనాయిని రాజేందర్ రెడ్డి, హనుమ కొండ కలెక్టర్ పి. ప్రావీణ్య ఐఏఎస్,వరంగల్ కలెక్టర్ సత్యశరదా లను కలిసి పుష్పగుచ్చం అందచేసి హోలీ శుభకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, లక్ష్మి ప్రసాద్, జిల్లా నేతలు శ్రీనివాస్, సురేష్, రాజేష్ ఖన్నా, రాజీవ్, అనూప్, పథ్వి, రాజేశ్వర్ రెడ్డి, పైడి రాజు, రామంజనేయులు, హరినాథ్, శివ, వెంకట్రం రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

హనుమకొండ చౌరస్తా : హోలీ పండుగ వేళ నగరంలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి వేడుక జరుపుకున్నారు.అనంతరం హనుమ కొండ జిల్లా,వరంగల్ జిల్లా కలెక్టర్ లు పి.ప్రావీణ్య,డాక్టర్ సత్య శారద ,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఇంటికి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వారివెంట సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు,శ్రీనివాస్‌రావు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

55వ డివిజన్‌లో...

గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ భీమారం ఘనంగా హెూలీ సంబరాలు వేడుకలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంఘాల విక్టరీ బాబు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడతూఓరుగల్లు లో హోళీ సంబరాలకు నెలవు, ఇక్కడ ఉమ్మడి జిల్లాలో, ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి కొమ్మల, కొరివి, కోటంచ లో హెూలీ కోలాహలంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతుందని అన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు

- ఇరు గ్రామాల నుండి గుట్టకు చేరిన ఉత్సవమూర్తుల ప్రతిమలు
- వైభవంగా శ్రీవారి కళ్యాణం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హసన్‌పర్తి మండలంలోని అంబాల క్రాస్‌రోడ్డులో ఐదురోజులపాటు జరిగే శ్రీ ఎర్రగట్టు వెంకన్న జాతర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. హసన్‌పర్తి నుండి పెద్దరథచక్రాల బండపై, భీమారం నుండి చిన్నరథ చక్రాల బండిమీద శ్రీ అలివేలు మంగమ్మ, పద్మావతి సమేత శ్రీనివాసుడి ఉత్సవ మూర్తుల ప్రతిమలు రాత్రి ఎర్రగట్టుగుట్టకు చేరుకున్నాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకట్రావ్ 14 మంది ధర్మకర్తలు ఉత్సవమూర్తుల ప్రతిమలను కళ్యాణమండపానికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకట్రావ్, 14 మంది ధర్మకర్తలు శ్రీవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఆలయ పూజారులు వేధాంతం పార్థసారథాచార్యులు, ఆరుట్ల శ్రీధరాచార్యులు, స్వామివారికి శుక్రవారం రాత్రి 11.48 నిమిషాలకు వేధమంత్రోశ్చరణల మధ్య కళ్యాణం జరిపించారు.



14 మందితో జాతర ఉత్సవ కమిటీ

మండలంలో ఐదు రోజుల పాటు నిర్వహించే శ్రీ ఎర్రగట్టు వెంకన్న జాతర ఉత్సవ కమిటీ గురువారం నియామకమైనట్లు ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వెంకట్రావ్ తెలిపా రు. ఈ సందర్భంగా 14 మందిని ఆలయ ధర్మకర్తలు గా నియమిస్తూ తెలంగాణ దేవాదాయ శాఖ ఉత్తర్వు లు జారీ చేసినట్లు ఈవో తెలిపారు. వీరిలో ఆరెల్లి వెంకటస్వామి, శీలం రమేష్, కనపర్తి రాజు, పోలరాజు శ్యామల, చింతల రమేష్, బిగుల్ల సురేష్, మానుపాటి విజేందర్, చాగంటి సదానందం, తోట శ్రీనివాస్, కొండమీది సంతోష్, అటికం శ్రీనాథ్ గౌడ్, సంఘాల ప్రశాంత్ కుమార్, వేదాంతం పార్థసారదాచార్యులు, ఆరుట్ల శ్రీధరాచార్యులు ఉన్నట్లు తెలిపారు.

ఈనెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరిగే ఎర్రగట్టు వెంకన్న జాతర ఉత్సవ కమిటీ ధర్మకర్తలుగా కొనసాగుతారని ఈవో వెంకట్రావు వెల్లడించారు.

ప్రశ్నించేతత్వాన్ని వినియోగదారులు అలవర్చుకోవాలి

నవతెలంగాణ-నయీంనగర్



వినియోగదారులు ప్రశ్నించేతత్వాన్ని అలవాటు చేసుకోవాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షులు, సీసీఐ కార్యదర్శి డాక్టరు పల్లెపాడు దామోదర్ అన్నారు. ఈనెల 15న వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ ఎక్సైజ్‌కాలనీలో జిల్లా వినియోగదారుల సలహా సంఘం ఏర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో 1986 నుండి వినియోగదారుల చట్టం అమలులో ఉందని, పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు చట్టపరంగా న్యాయం జరిగేటట్లు చూడడానికి భారత ప్రభుత్వం 2019 నుండి వినియోగదారుల పరిరక్షణ చట్టం అమలు చేస్తుందన్నారు. 2019 ఆగస్టు 6న వినియోగదారుల రక్షణ బిల్ ఇండియన్ పార్లమెంట్ లో ఆమోదం తెలిపి, వినియోగదారుల రక్షణ చట్ట సవరణను భారత రాష్ట్రపతి 2019 ఆగస్టు 9న గెజిట్ ప్రచురణ జరిగిందన్నారు. కొత్త చట్టం మూడు దశాబ్దాలకు పైగా అమల్లో ఉన్నటువంటి పాత వినియోగదారుల రక్షణ చట్టాన్ని భర్తీ చేసిందన్నారు.వినియోగుదారుల క్రొత్త రక్షణ చట్టాలలో ముఖ్యమైన అంశాలను వివరించారు.

ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా వినియోగదారులు చైతన్యవంతులు అయితేనే అక్రమాలను అరికట్టవచ్చని వినియోగదారులు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని ఏవస్తువు కొనుగోలు చేసినా ఒరిజినల్ బిల్లులు మాత్రమే తీసుకోవాలని, ఉత్పత్తిదారుడు ఇచ్చే గ్యారెంటీ, వారంటీ కార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని వస్తువుల్లో నాణ్యతా లోపం ఉన్నప్పుడు వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని అన్నారు.

కొనసాగుతున్న పనులతో తీరనున్న కటాక్షపూర్ వంతెన కష్టాలు

నవతెలంగాణ-ఆత్మకూరు





163 వ జాతీయ రహదారిపై ఆత్మకూరు మండలంలో కటాక్షపూర్ పెద్ద చెరువు ఏటా వర్షాకాలంలో మత్తడిదూకుతూ వరద ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటుంది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగి జాతీయ రహదారి రెండుమూడు రోజులు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ప్ర పంచస్థాయిలో యూనెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, తెలంగాణ కుంభమేళగా ప్రసిద్ధిగాంచిన వన దేవతలు కొలువైన మేడారం, ప్రసిద్ధిగాంచిన పర్యాటక ప్రాంతాలైన లక్నవరం, భోగత జలపాతం వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి. అలాగే తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కలుపుతున్న జాతీయ రహదారి ఇదే. దిని పై నిత్యం వందల వాహనాలు తిరుగుతుంటాయి. వాహనదారుల ఇబ్బందులు దష్టిలో పెట్టుకొని జాతీయ రహదారి సంస్థ (ఎన్‌హెచ్ఎఐ) కటాక్షపూర్ వద్ద హై లెవెల్ వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టారు. రూ.300 వందల కోట్ల పై చిలుకు రూపాయల అంచనా వ్యయంతో వరంగల్ ఆరేపల్లి నుండి ములుగు మండలం గట్టమ్మ ఆలయం వరకు నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. రోడ్డు విస్తరణలో భాగంగా ఈ వంతేన ను అత్యాధునిక టెక్నాలజీ తో 120 మీటర్ల పొడవు, 28 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. ఈ ఏడాది జూన్ వరకు తొలి దశలో రెండు వరుసల వంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు పనులు ముమ్మరం చేశారు.

ఎండుతున్న పంటలతో రైతుల్లో ఆందోళన

- పడిపోతున్న భూగర్భ జలాలు
- రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలో రైతులు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు అపర భగీరథ కష్టాలు అని చెప్పవచ్చును. మండలంలో పెద్ద చెరువులు లేకపోవడంతో ఎక్కువగా వ్యవసాయం బావులపై కొద్దిపాటి బోర్లపై ఆధారపడి కొనసాగిస్తున్నారు. పంటలకు మంచి అనువైన నల్లరేగడి నేలలు ఉండడంతో రైతులు ఎక్కువగా యాసంగి సీజన్లో మొక్కజొన్న వరి పసుపు ఇతర కూరగాయ పంటలు పండిస్తున్నారు. ముఖ్యంగా వేసవికాలం సమీపిస్తుండడంతో ఎండలతీవ్రతకు బావుల్లో, బోర్లలో నీటిమట్టం తగ్గి పలు పంటలకు నీరును అందించడానికి విఫలప్రయత్నం చేస్తున్నారు. బావులు ఒక్కొక్కటి 10 కోలల వరకు లోతులో ఉన్నా బావిలో సైతము నీరు లేక రైతులు మొక్కజొన్న ఇతర పంటలకు చివరి ఒకటి,రెండు తడులు ఇస్తే పంటలు చేతికి వచ్చే సమయం ఆసన్నం కావడంతో ఎస్ఆర్ఎస్పీ కెనాల్ కాలువద్వారా వస్తున్న నీటిని ఇతర బావుల్లోని గల నీటిని 200 వరకు పైపుల దూరం వరకు కొందరు రైతులు వేసి నీటిని అందిస్తున్నారు. మరికొందరికి ఆ అవకాశం లేకపోవడంతో పంటలు ఎండిపోయే స్థితిలో ఉన్నాయి. ముఖ్యంగా ఈ సంవత్సరము మొదట్లో వర్షాలు ఎక్కువగా కురిసినప్పటికీ నీరు వచ్చినప్పటికీ గత ఆరు నెలల కాలంలో ఒకవర్షం కూడా లేకపోవడంతో భావులలో నీటిమట్టం తగ్గి పంటలు ఎండపోయే సమయము వచ్చినదని రైతులు వాపోతున్నారు.

గత ఐదారు సంవత్సరాల నుండి బావులలో నీరు సమద్ధిగా ఉండి పంటలు చేతికి వచ్చేవని రైతులు తెలుపుతున్నారు. మార్చి నెలలో ఒక్కసారిగా భూగర్భ జలాలు పడిపోవడంతో దిక్కుతో చని పరిస్థితుల్లో కొందరు రైతులు అల్లాడుతున్నారు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీరు వస్తున్న కొందరి రైతులకు మాత్రమే ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు. బావులలో మట్టిపడి కూడా భూగర్భ జలాలు తగ్గాయని ప్రభుత్వము కల్పించుకొని పనులను ఉపాధి హామీ కూలీలకు ఇచ్చి తీపించే ఏర్పాటు చేయాలని కొందరు రైతులు తెలుపుతున్నారు.

ప్రభుత్వం పరిహారం అందించాలి : మందుర్తి లింగయ్య, దామెర

మాకు మూడెకరాల భూమి ఉందని మూడు లక్షలు పెట్టి బావి ఒక బోరును వేయించానని బావి 9కోలాల వరకు ఉందని ఆ నీటితో రెండు ఎకరాల్లో మొక్కజొన్న, అరఎకరంలో సొరకాయ మరో అర ఎకరంలో శనిగ పంటలను వేశాం. శనగ పంట కోతకు రాగామొక్కజొన్న పీచుదశలో ఉండి నీరు లేక ఎండిపోయే పరిస్థితిలో ఉంది. సొరకాయ పంట పూత దశలో ఉంది ఈ రెండు పంటలు ఎండిపోతున్నాయి ఇప్పటివరకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టాను. ఒక రూపాయి కూడా వచ్చే పరిస్థితిలో లేదు ప్రభుత్వం మాలాంటి వారిని గుర్తించి ఎండినపంటలకు నష్టపరిహారం ఇవ్వాలి.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ల్యాదెళ్ళ శివారులో శుక్రవారం దామెర ఎస్సై కొంక అశోక్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మూడు ట్రాక్టర్ లు ఇసుకను తరలిస్తుండగా, అనుమానం వచ్చి వాటిని నిలిపి వివరాలు సేకరించారు. కమలాపూర్ మండలం జూజూనగర్ నుంచి వరంగల్ కు ఇసుక తరలిస్తున్నామని, ఎటువంటి అనుమతులు లేవని పేర్కొన్నారు. వెంటనే మూడు ట్రాక్టర్‌లతో పాటు డ్రైవర్‌లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం మార్చి 15, 2025

ఐక్యతను పెంపొందించే ప్రత్యేక పర్వదినం హోలీ

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

విభేదాలను తొలగించి స్నేహం, ఐక్యతను పెంపొందించే ప్రత్యేకమైన పర్వదినం హోలీ పండుగ అని, మన సంస్కృతీ, సాంప్రదాయాలను తెలియజేసే పండుగలను ఘనంగా జరుపుకోవడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ కుటుంబ సభ్యులు, ఎస్పీ కిరణ్ ఖరే, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి సహజ సిద్ధమైన రంగులతో హోలీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... సమాజంలో అందరూ సఖ్యతగా, సోదరభావంతో కలిసిమెలసి ఉండేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని తెలిపారు. ఈ వేడుకలో కలెక్టర్ సతీమణి, క్యాంపు సిబ్బంది పాల్గొని హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. కలెక్టర్ మరియు ఎస్పీ కలిసి రంగులు చల్లుకుని, సంతోషాన్ని పంచుకున్నారు.

యాదవ మహాసభ నాయకుల పరామర్శ



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో యాదవ మహాసభ సభ్యులు, జిల్లా అధ్యక్షులు మాదం సాగర్‌యాదవ్ తండ్రి మాదం సాంబయ్య ఇటీవల మృతిచెందాడు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని యాదవ మహాసభ నాయకులు పరామర్శించారు. యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవియాదవ్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య యాదవ్, కులపెద్దలు గొర్రె శ్రీనివాస్, కోఆపరేటివ్ డైరెక్టర్ బైకాని సాగర్ యాదవ్, డైరెక్టర్ బోయిని రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదం కుమార్ యాదవ్, సూరబోయిన కుమార్‌యాదవ్, సాంబయ్య యాదవ్, మాలగాం యాదవ్, బైకాణి సారయ్య యాదవ్, బై కాని వేణుయాదవ్, గొర్రె సాంబయ్య యాదవ్, వంగ కొమురయ్య యాదవ్, తదితరులు కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన హోలీ సంబరాలు



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని 18 గ్రామపంచాయతీలో హోలీ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. చిన్న పెద్ద యువతి యువకులు అధికారులు ఉద్యోగులు అనే తేడా లేకుండా అందరూ హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు, యువతీ యువకులు, ఒకరికొకరు రంగులు చల్లుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దట్టమైన అడవి ప్రాంతంలో గల లింగాల ఏజెన్సీ గ్రామపంచాయతీ పరిధిలోని కొడిశల గ్రామంలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు.



గోవిందరావుపేట : మండల వ్యాప్తంగా శుక్రవారం రంగుల పండుగ హోలీని ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రజలు జరుపుకున్నారు. హోలీని పురస్కరించుకొని సోషల్ మీడియా వేదికగా రాజకీయ నాయకులు, పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు. మద్యం షాపులు మూసివేసినప్పటికీ బెల్ట్ షాపు లలో విచ్చల విడిగా మద్యం లభించింది. ముందు రోజు ఎస్ఐ హెచ్చరికలు ఏమాత్రం పనిచేయలేదు. యువత మద్యం మత్తులో రంగులు పూసుకునే ఈత సరదా కోసం ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందారు. ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు అందరూ ఒకరినొకరు ఎలాంటి తారతమ్యం లేకుండా సందడి చేశారు.



మహదేవపూర్ : మహాదేవపూర్‌లో హోలీ పండుగ శుక్రవారం సంబు రాలు అంబరాన్ని అంటాయి. హోలీ సంబురాల్లో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం తెల్లవారుజామున కాముని దహనం చేశారు.



మల్హర్‌రావు : మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో హోలీ వేడుకలు శుక్రవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. మహిళలు, చిన్నారులు, యువతీ యువకులు, ఒకరికొకరు రంగులు చల్లుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మానేరు పరివాహక ప్రాంతంలో హోలీ వేడుకలు జరిపారు. తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, మాజీ జెడ్పీటీసీలు గొనె శ్రీనివాసరావు, అయిత కోమల రాజిరెడ్డి, కొండ రాజమ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు క్రాంతి, సవేందర్, రాహుల్, జక్కుల వెంకస్వామి యాదవ్, రాజునాయక్, అడ్వాల మహేష్, మమత, రజిత పాల్గొన్నారు.



కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఘనంగా హోలీ నిర్వహించారు. గ్రామంలో ఉన్న యువత ఉదయం నుండి ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాం క్షలు తెలుపుకున్నారు. అనంతరం అందరూ త్రివేణి సంగమం గోదావరి నదిలో స్నానాలు చేశారు.



చిట్యాల : బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. శుక్రవారం హోలీ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వ ర్యంలో హోలీ సంబరాలు జరుపుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఏరు కొండ రాజేందర్‌గౌడ్, మడికొండ రవీందర్‌రావు, పంద్రల వీరస్వామి, పెరు మళ్ళ రవీందర్‌గౌడ్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఇంచర్ల రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, కల్వచర్ల రాము, చారి, కొత్త కొండ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం ఐటీడీఏ : మండలంలో హోలీ వేడుకలు అంబరాన్ని అంటాయి. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని ప్రజలకు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు రంగులు చల్లారు. సంబరాలు జరుపుకున్నారు. ఆదివాసీ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఒకరికొకరు రంగులు చల్లుకున్నారు. కూనూరు మహేష్, ప్రదీప్‌రావు, గడ దాసు సునీల్‌కుమార్, మల్లారెడ్డి, వావిలాల ఎల్లయ్య, నర్సింగరావు, పాపా రావు, తదితరులు పాల్గొన్నారు.



మంగపేట : హోలీ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకు న్నారు. హోలీ సందర్భంగా యువత చిన్న పిల్లలు వీధుల్లో తిరుగుతూ ఒక రిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలతో ఆనందంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు.



చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐలయ్య ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ సమ్మిరెడ్డితో హోలీ సంబరాల్లో పోలీసులతో, యువకులతో గ్రామ ప్రజలంతా మమేకమై ఆనందంగా కలిసి హోలీ సంబరాలు ఘ నంగా జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు చింతల రమేష్, కొత్తపల్లి రామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి కట్కూరి రమేష్, ఉపాధ్యక్షులు పుల్ల రవితేజ, బోళ్ల రాజేందర్, ఎస్ రాజేందర్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహితగణపేశ్వరాలయం కోటగుళ్ల లో హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మోదుగా తీగ దారి పూలతో స్వామిని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. గత 13 సంవత్సరాలుగా ఇలా అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది. అలంకరణ కార్యక్రమానికి ముందు ఆలయ ప్రాంగణంలోని గణపతి, నందీశ్వరుడు నాగదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు తీర్థ ప్రసాదాలను అందజేశారు. హోలీ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

ఈత.. జర.. జాగ్రత్త



ప్రాణాలు తీస్తున్న ఈత సరదా! మృతుల్లో అధిక శాతం విద్యార్థులే..

నవతెలంగాణ-గోవిందరావుపేట

వేసవికాలం వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు ఈత ఒక సరదా. కానీ, ఈత ప్రాణాలతో చెలగాటంగా మారి ప్రతి సంవత్సరం ఎక్కడో ఒకచోట అపశృతి దొర్లుతోంది. దీని పర్యవసానం ఆ కుటుంబంలో విషాదం అలముకుంటుంది. ప్రధానంగా వేసవిలో ఒక పూట బడులు నిర్వహిస్తుండడంతో సాయంత్రం వేళ విద్యార్థులు పొలాల వైపు వెళుతున్న గ్రామంలో కాలువ గట్లు చెరువులు కుంటలు సరదాగా కనిపిస్తాయి. కనిపించిందే తడవుగా అందులో ఈత కొట్టాలన్న కోరిక కూడా పుడుతుంది. ఒడ్డుకు చేతులు పట్టుకుని ఈత కొడుతున్న క్రమంలో ఈత సరిగా రాకపోవడం ఆ ప్రాంతంలో నీటి లోతు సమాచారం తెలవకపోవడం వంటి సంఘటనలతో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు.

గోవిందరావుపేట మండలంలో గుండ్లవాగు, దెయ్యాలవాగు, లక్నవరం చెరువు, రంగాపురం కాలువ, నరసింహుల కాలువ, శ్రీరామ్‌పతి కాలువ, గౌరారం చెరువు, తంగేళ్లకుంటతో పాటు అనేక రకాల చిన్నచిన్న కుంటలు, చెరువులు అనేకం ఉన్నాయి. తల్లిదండ్రులు చెప్పిన పనిమీదనో లేక ఇతరత్రా అవసరాల కోసం వ్యవసాయం పనుల నిమిత్తం తల్లిదండ్రులతో కలిసి చేనుకు వెళుతూ వస్తున్న క్రమంలో పిల్లల దృష్టి ఈ నీటి కుంటలపై పడుతుంది. వేరే సమయాలలో తోటి మిత్రులతో కలిసి ఈత కొట్టాలన్న సరదా పుడుతుంది. విద్యార్థులు ఒక్కరుగా పోకుండా మిత్రులతో కలిసి గుంపుగా వెళతారు. ఒకరినొకరు పోటీ పడ్డట్టుగా ఈతలో సరదా చేస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చేపడుతున్న ఎక్కడో కాడ ఈత దుర్మరణాల సంఘటనలు తలెత్తుతున్నాయి. గతంలో పోలీసు శాఖ నుండి వాగుల వెంట కాలువ గట్ల వెంట చెరువుల వెంట ప్రమాద హెచ్చరికలను జారీ చేసి బోర్డులను నాటి ప్రమాదాలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేవారు. అయితే ఒక్క పూట బడులు ప్రారంభమయ్యాయి అంటేనే రెండవ పూట పిల్లలు ఎటు వెళతారు ఎక్కడ ఎలాంటి సంఘటన తలెత్తుతుందన్న సందేహం మొదలవుతుందని పిల్లల తల్లిదండ్రులు అభిప్రాయ పడుతున్నారు. వీటికి పులిస్టాప్ పెట్టాలంటే విద్యార్థుల్లోన, తల్లిదండ్రులలోను ఉపాధ్యాయులలోనూ, తోటి మిత్రులలో కూడా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని బాధితులు అభిప్రాయపడుతున్నారు.

గతంలో అనేకమంది మృతి..



రెండేండ్ల కిందట ఈత ప్రమాదంలో మృతిచెందిన విద్యార్థి అక్షయ్‌కుమార్

మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట, పాస్రా, బుసపురం, ,దుంపెల్లి గూడెం గ్రామాలలో గతంలో ఈత సరదాతో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులు ఉన్నారు. ప్రాథమిక విద్య నుండి హైస్కూల్ స్థాయి వరకు పలు తరగతులు చదువుతున్న విద్యార్థులు చనిపోయిన వారిలో ఉన్నారు. ఇప్పటికి వేసవి వచ్చిందంటే ఎక్కడ ఏం జరుగుతుంది అన్న భయం అటు తల్లిదండ్రులలోను ఇటు ఉపాధ్యాయులలోను చివరకు పోలీసు వారికి కూడా ఒక భయం వెంటాడుతోంది. గతంలో చల్వాయి గ్రామంలో హాస్టల్ విద్యార్థి ఒకసారి, పదో తరగతి చదువుతున్న విద్యార్థి మరోసారి ఈత ప్రమాదంలో మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. మండల కేంద్రంలో ఒకే కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఈత ప్రమాదంలో చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. హోలీ సందర్భంగా కూడా లక్నవరం చెరువులో గతంలో కొందరు యువకులు మునిగి మృతిచెందిన సందర్భాలు ఉన్నాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు సహితం ప్రమాదాల బారిన పడి మృతి చెందడం జరిగింది. మండలంలోని చల్వాయి గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం అక్షయ్‌కుమార్ అనే పదవ తరగతి విద్యార్థి బడి వదలగానే ఇతర మిత్రులతో కలిసి దెయ్యాలవాగు సమీపంలో ఈతకు వెళ్లి మృత్యువాత పడ్డాడు. గత సంవత్సరం చల్వాయి గ్రామంలోని హాస్టల్ విద్యార్థి ఈతకు వెళ్లి కుంటలో పడి మృతిచెందడం జరిగింది.

అవగాహన కల్పించాలి : రమేష్, చల్వాయి



విద్యార్థులలో ఈత వల్ల జరిగే అనర్థాలను వాటి పర్యవసానం తదితర అంశాలపై అవగాహన కల్పించాలి. ఈత నేర్చుకోవడం మంచిదే కానీ అందుకు అనువైన వసతులు సౌకర్యాలు ఉన్న ప్రదేశాల్లో నేర్చుకోవడం మంచిది. గత రెండు సంవత్సరాల క్రితం 16 సంవత్సరాల వయస్సు కలిగిన నా మనవడు అక్షయ్ కుమార్ ను కోల్పోయాను. ఆ బాధ ఎప్పటికీ తీరనిది. ఇలాంటి బాధ మరొకరికి కలగకూడదు. అందుకు పాఠశాల స్థాయిలో లేదా మండల స్థాయిలోనైనా విద్యార్థులకు ఆటలు పాటలు నేర్పిన విధంగా ఈత కూడా నేర్పితే మంచిది. తరచూ ఇలాంటి ప్రమాదాలు తలెత్తడం వల్ల పలు కుటుంబాల్లో కడుపుకోత మిగులుతోంది.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
● ఆశిరెడ్డిపల్లిలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు
● రాఘవాపూర్‌లో లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ-టేకుమట్ల

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో సుమారు రూ.95లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా సుబ్బక్కపల్లి గ్రామంలో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం టేకుమట్ల, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, గరిమిళ్లపల్లి గ్రామాలల్లో ఎస్సీ కాలనీలల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందించేలా చూస్తానని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. సదరు గుత్తేదారులు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదని అన్నారు. అనంతరం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాఘవాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వెంకటేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి రాఘవాపూర్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం నుండి లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

సద్వినియోగం చేసుకోవాలి

● ఆస్పత్రి సూపరింటెండెంట్ సురేష్‌కుమార్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

స్వచ్ఛంధ సంస్థ ద్వారా అందించిన పరికరాలను ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రి సూపరిం టెండెంట్ సురేష్‌కుమార్ తెలిపారు. హుండాయ్ మోటర్ ఇండియా ఇంజినీరింగ్ ప్రయివేట్ లిమిటెడ్ కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ ద్వారా సమా రిటర్న్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంధ సంస్థ నేతృత్వంలో రూ.27లక్షల విలువైన రోగులకు ఉపయోగపడే పరికరాలను వెంకటాపురం, ఏటూరునాగారం ఆస్పత్రులకు ఆందజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ పరికరాలు ఈ రెండు ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. ఆస్పత్రులకు ఈ పరికరాలను అందించిన సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థ అధినేత రామ్‌కుమార్ తో పాటు హుండాయ్ సిఎస్ఆర్ టీం సభ్యులు శ్రీకాంత్, సచిన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

అడ్డుకున్న పోలీసులు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను పార్టీ నాయకులు దగ్ధం చేసే ప్రయత్నం చేశారు. కాగా పోలీసులు అక్కడికి చేరుకొని దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అప్రజ స్వామిక విధానాలకు రేవంత్ రెడ్డి నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయాలని పార్టీ అధిష్టానం పిలుపునిచ్చిందన్నారు. ఈ మేరకు పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేసినట్టు చెప్పారు. శాసనసభలో బీఆర్ఎస్ ఉంటే ప్రభుత్వాన్ని ప్రశ్ని స్తారని ఉద్దేశంతో రేవంత్ ప్రభుత్వం వారిని గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది అ న్నారు. రానున్న రోజుల్లో పార్టీ ఆధ్వర్యంలో రైతులు ప్రజల కోసం మరిన్ని ఆందో ళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సునిల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ప్రదీప్ రావు, తాడూరి రఘు, ఖాజా పాషా, బోజారావు, రామ్మూర్తి, మాదారి రామయ్య రాంనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

● రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

హోలీ ఉత్సవాలు పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారం మంథని నియోజకవర్గ, భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలతోపాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండగ హోలీ.. స్నేహం, ఐక్యత, ఆనందానికి ప్రతీకన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలోని ప్రతి క్షణం హోలీ పండగలా రంగుల సమ్మేళనంగా మారాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆశీర్వచనాలు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం, కుందనపల్లి మాజీ ఎంపీటీసీ పింగిళి వెంకటేశ్వర రెడ్డి - స్వాతి కుమార్తె లక్షితరెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి హాజరై లక్షితరెడ్డిని ఆశీర్వదించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,మాజీ ఎంపీటీసీలు ఆదిరఘు, పోతనవేన ఐలయ్య,మాజీ సర్పంచ్లు ఉద్దమారి మహేష్, బిలగంటి ఉపేందర్‌రావ్, దేవేందర్, పొన్నం చంద్రయ్య, చదువు మహేందర్ రెడ్డి, నల్లబెల్లి రవీందర్,నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ అఫ్జల్, మమ్మద్ అక్రమ్, మొగుళ్ళపల్లి మండల సీనియర్ నాయకులు నరహరి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలి

మ్యూచువల్ టీచర్ ఫోరం ములుగు

జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్



నవతెలంగాణ-మంగపేట

ఉమ్మడి జిల్లాల్లో మ్యూచువల్‌పై వెళ్లిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం తక్షణమే సర్వీస్ ప్రొడక్షన్ కల్పించాలని మ్యూచువల్ టీచర్ ఫోరం ములుగు జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ కోరారు. శుక్రవారం రాజుపేటలో జరిగిన మ్యూచువల్ టీచర్ ఫోరం సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జిల్లాలను ముక్కలు ముక్కలు చేసి ప్రభుత్వ పరిపాలన ధ్యేయంగా చిందర వందర చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. వారు చేసిన తప్పును సరిదిద్దుకోవడానికి ప్రభుత్వ సౌలభ్యం కోసం 317 జీవో కారణంగా 2022 జనవరిలో ఉపాధ్యాయుల బదిలీ అప్లికేషన్లలో మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ కు అవకాశం ఇచ్చి అవసరం ఉన్నవాళ్లు మ్యూచువల్ లో వెళ్లండని గత ప్రభు త్వం చెప్పిందన్నారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనల ప్రకారం మ్యూచువల్ పై వెళ్లిన ఉపాధ్యాయులకు జీరో సర్వీస్ అని చెబుతూ తక్కువ చూపు చూస్తుం దని అన్నారు. సీనియార్టీ కలిగిన ఉపాధ్యాయులు జూనియర్లుగా మారారని సొంత జిల్లాలో పనిచేసే అవకాశం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న తమను పట్టించుకోవడం లేదని అన్నాడు. ప్రభుత్వం స్పందించి మ్యూచువల్‌లో ట్రాన్స్‌ఫర్లు పొందిన ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని కోరారు. సమావేశంలో మ్యూచువల్ టీచర్ ఫోరం కార్యవర్గ సభ్యులు జన్ను అనిల్ కుమార్, కొమరం నాగభూషణం, కే రాజశేఖర్, లక్ష్మీనారాయణ, మల్లెం నరేష్, కందుల నాగరా జ్, శనిగారపు రాజబాబు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామానికి చెందిన దన్నూరి సాయికుమార్(22), దోమెడ గ్రామానికి చెందిన పాయం నితిన్, ఇద్దరూ ద్విచక్ర వాహనంపై రాత్రి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లోని చొప్పాల గ్రామంలో జరుగుతున్న ముసలమ్మ జాతరకు పోయి తిరిగి వస్తున్న న్నాడు. ఈక్రమంలో తాడ్వాయి మండలం నర్సాపూర్(పిఏ) గ్రామం మోరి వద్ద ఉన్న చెట్టును ఢీకొట్టారు. బాలన్న గూడెంకు చెందిన దన్నూరి సాయికుమార్ అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. దోమడకు చెందిన సాయం నితిన్ అనే యువకుడు తీవ్ర గాయాలయ్యాయి. నితిన్ ను 108 ద్వారా ములుగు ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సాయికుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం హాస్పిటల్‌కు తరలించారు. తాడ్వాయి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



నవతెలంగాణ-మహాదేవపూర్

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. జిల్లా నాయకులు జేరిపోతుల సనత్‌కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలను భూపాలపల్లి జిల్లాలో ముందుకు తీసుకువెళ్లడంలో ప్రముఖ పాత్ర వహిస్తానని తెలిపారు. కాల్వ రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై పార్టీ స్థాపించి దేశ రాజకీయాలు ప్రభావితం చేసే స్థాయికి జనసేన పార్టీ ఎదిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శేషజ్వాల రాజేష్, పైడిమల్ల రాజు, పోలోజు అవినాష్ నారా రవికాంత్. తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతిని భావితరాలకు అందించాలి

● ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కొమురవెల్లి రమేష్



నవతెలంగాణ- ములుగు

భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత నేటి సమాజంలో తల్లిదండ్రులకు ఉన్నదని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రామాలయం మైదానంలో ములుగు వాసవి కార్పొరేషన్ అధ్యక్షులు సిరుప సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వాసవి కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి నూక రాజేందర్, కోశాధికారి గర్రెపల్లి రూకేష్, డైరెక్టర్ తొడుపునూరి కిషోర్ సీనియర్ సభ్యులు అక్కినపల్లి ఓంప్రకాష్, గంగిశెట్టి శ్రీనివాస్, ములుగు మండల ఆర్యవైశ్య మహాసభ అధ్య క్షులు కొమరవెల్లి సతీష్, సీనియర్ వైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి హరినాథ్, గంప రఘువీర్, గర్రెపల్లి దేవేందర్, గంగిశెట్టి రాజ్ కుమార్, కొండ్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | మార్చి 15, 2025 | www.navatelangana.com

ముఖ్యమంత్రి సభను అడ్డుకుంటాం : బీఆర్ఎస్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సభను ఖచ్చితంగా అడ్డుకుంటామని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, జెడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ మారిన వాళ్లను రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా కడియం శ్రీహరితో కలిసి సభ నిర్వహించడం ఎలా న్యాయమని ప్రశ్నించారు. గత పదేండ్ల కాలంలో కేసీఆర్ పాలనలో రైతులు రాజులుగా జజీవించారని, కానీ ప్రస్తుతం సాగునీరు అందక పంటలు ఎండి పొలాలు బీడులుగా మారి రైతులు సకల గోసలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి నియోజకవర్గం రైతులకు ఎలాంటి న్యాయం చేయకుండా అడుగుపెట్టడం ఏం హక్కు ఉందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టంతో గెలిచిన కడియం శ్రీహరి స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలోకి చేరి కాంగ్రెస్ పార్టీలో వ్యతిరేకంగా విద్వేషాలు రెచ్చగొడుతూ ఈ సభను నిర్వహించడం తప్పకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు తాటికొండ సురేష్, బీఆర్అఎస్ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్య క్షులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

నవతెలంగాణ-లింగాలఘణపురం

ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడానికి నిరసిస్తూ నడుస్తున్న అసెంబ్లీలో సంపూర్ణమైన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలు శుక్రవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్ మాదిగ మాట్లాడుతూ మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని, ఆ బాధ్యతను విస్మరించి వర్గీకరణ లేకుండానే తెలంగాణలో ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేసి నయవంచనకు గురి చేశాడని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్ల ఉపేందర్ మాదిగ, జనగాం ప్రవీణ్ మాదిగ, రాపాక రఘుపతి మాదిగ, చింతల చంద్రమౌళి మాదిగ, రాగల్ల ఉపేందర్ మాదిగ, గిరిబాబు, ఆకుల రవి, మల్లేశం, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మండల సంఘం ఎన్నిక



నవతెలంగాణ-కొడకండ్ల

ఆర్యవైశ్య నూతన మండల కార్యవర్గం శుక్రవారం మండల కేంద్రంలోని మార్కండేయ భవనంలో జిల్లా ఎన్నికల అధికారి మాదంశెట్టి వరుధిని ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఆర్యవైశ్య మండల అధ్యక్షునిగా కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన దామెర శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్‌తో పటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి



నవతెలంగాణ-జనగామ

విద్యుత్ ప్రమాదంలో పదకొండేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన జనగామ పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ పట్టణం కురుమవాడకు చెందిన సందెల వెంకటేశ్వర్లు కుమారుడు కనిష్కవర్ధన్ (11) తను నూతనంగా నిర్మిస్తున్న ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్ తగిలి మృతి చెందాడు. శుక్రవారం ఉదయం తండ్రి వెంకటేశ్వర్ తన కుమారుడితో వెళ్లి నూతనంగా నిర్మిస్తున్న ఇంటి గోడలకు నీళ్లు పడుతున్నాడు. ఈ క్రమంలో వైర్లు తేలి నీటితో తడవడంతో తండ్రికి కరెంటు షాక్ రాగా అక్కడే ఉన్న కుమారుడు కనిష్క హర్షవర్ధన్ కు విద్యుత్ షాక్ తగిలింది. విషయాన్ని అక్కడే ఉన్న కొందరు గమనించి విద్యుత్ కనెక్షన్లు తొలగించి వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలిస్తుండగా కుమారుడు కనిష్కవర్ధన్ మతిచెందగా తండ్రి వెంకటేశ్వర్లు చికిత్స పొందుతున్నాడు.

కవులకు, కళాకారులకు, రచయితలకు పాలకుర్తి నిలయం



నవతెలంగాణ-పాలకుర్తి

కవులకు, కళాకారులకు, రచయితలకు పాలకుర్తి నిలయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. తొలి తెలుగు విప్లవకవి పాల కురికి సోమనాథుడి దీపారాధన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి సోమనాథుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ తొలి తెలుగు ఆది కవి పాల్కురికి సోమనాథుడి జన్మించిన నేలలో మనం పుట్టడం మన అదష్టం అన్నారు. సోమనాథుడి ఇంటి పేరే క్రమక్రమంగా పాలకుర్తి గా మారిందన్నారు. ఇంత చారిత్రాత్మక నేలను అన్ని విధాలా అభివద్ధి చేయడానికి అహర్నిశలు కషి చేస్తామన్నారు. పాలకుర్తి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా పూర్తిస్థాయిలో అభివద్ధి చేసేందుకు ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని తెలిపారు. సోమనాథ కళాపీఠం ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమం నిర్వహించ డం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత రంగా స్వామి, సోమనాథ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, కళాపీఠం బాధ్యులు డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, దేవగిరి రామన్న, లక్ష్మన్న, డా.రమేష్, ఎం.బ్రహ్మచారీ, రాపాక సత్యనారాయణ, చీదర జగదీష్, గూడూరు లెనిన్, ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, అనిల్ శర్మ, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, దొంతి విజేందర్ రెడ్డి, మార్గం సాయి సందీప్ తేజ, కూరపాటి సుదర్శన్, సమ్మయ్య, నిరంజన్, కోటి, యకయ్య తదితరులు పాల్గొన్నారు.

16న అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

- జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కోట్లా రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్న సీఎం రేవంత్ రెడ్డికి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్వాగతం తరుపున స్వాగతం చెప్పనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం తెలి పారు. దోపిడీకి గురైన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ప్రయాణించే దిశగా కృషి చేస్తున్న సీఎం జనగామ జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ జిల్లానే అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో ఈనెల 16న స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని పే ర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు నాయకత్వంలో ఆ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సీఎం ముఖ్యంగా రేపు 16నజరగబోయే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రజాపాలన ప్రభుత్వానికి మద్దతు తెలిపాల్సిందిగా కోరుకుంటున్నారు. ప్రజలు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఈ బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. గత పాలకుల దోపిడిని గుర్తుచేసుకొని ఈ ప్రజా పాలన లో భాగస్వామ్యం కోసం ఈ సభను విజయవంతం చేయగలరు.

కండరాల వ్యాధి బాధితుల పట్ల కనికరం చూపని ప్రభుత్వాలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్రంలో సుమారు 4వేల మంది వరకు ఉన్న కండరాల క్షీణత వ్యాధి బాధితుల పట్ల ప్రభుత్వాలు కనికరం చూపడం లేదని తక్షణం ఈ వ్యాధి బాధితులకు నెలకు రూ.15 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గొల్లపల్లి బాపురెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తన కుమారుడు గొల్లపల్లి భాను ప్రసాద్ పుట్టుకతో బాగానే ఉన్నప్పటికీ 8 ఏళ్ల వయసు దాటగానే ఈ అరుదైన మస్క్యులర్ డిస్ట్రోఫీ (కండరాల క్షీణత) జబ్బు సోకిందని తెలుసుకొని రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద ఆస్పత్రులన్నీ తిరిగి లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకున్న కూడా ఫలితం లేకుండా ఆ జబ్బుకు మందులు లేవని తెలిసి బాధపడుతు భార్య భర్తలు ఇద్దరూ కలిసి తన కుమారుని సపర్యలు చేస్తూ కష్టపడుతున్నారు.

కాంగ్రెస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో గల మెడిసిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జలగం కుమార్ ను పరామర్శించారు. కుమార్ ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కుమార్ త్వరగా కోలుకునేందుకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. కుమార్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. కుమార్ కు వైద్యం అందించడం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హామీల అమలేది..?



- అమలుకు నోచుకోని హామీలు
- జిల్లాలో పూర్తికాని పెండింగ్ ప్రాజెక్టులు
- ఎండుతున్న పంట పొలాలు
- అయోమయంలో రైతులు
- కనిపించని పారిశ్రామిక కారిడారు
- కలగానే మిగిలిన లెదర్ పార్కు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్
- రేపు స్టేషన్‌ఘన్‌పూర్‌కు రానున్న ముఖ్యమంత్రి
- జిల్లా అభివద్ధిపై స్పష్టమైన ప్రకటన చేయాలి

నవతెలంగాణ-జనగామ

ఎన్నికల ముందు ఎన్నెన్నో హామీలు ఇచ్చారు. హామీలకు ఆశపడి ప్రజ పెడుతున్నాడులు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసింది శూన్యం అన్నారు. దాచుకొని దోచుకున్నారు. తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. తాము అధికారంలోకి రాగానే తెలంగాణ రూపురేఖలు మారిపోతాయి అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న అభివద్ధి ఏమి లేకపాయే. సాగునీరంధక పంటలు ఎండిపోయి రైతన్న కన్నీరు పెడుతున్నాడు. ప్రజల జీవన పరిస్థితులేమీ మెరుగుపడలేదు. ఆదాయ వనరులు తగ్గి కొనుగోలు శక్తి రోజుకు ప్రజలు కోల్పోతున్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మహిళల పైన, మైనర్



బాలికల పైన అత్యాచారాలు, హత్యలు ఆగలేదు. మహిళల జీవనస్థితిగతులు మారలేదు. తమ బతుకులు ఎప్పుడు మారుతాయి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లాకు కొత్త పరిశ్రమలు ఏమి రాలేదు. జనగామ ప్రాంతం నుండి ప్రతిరోజు వేల సంఖ్యలో యువత హైదరాబాదుకు జీవనోపాధి కోసం రైళ్లలో వెళ్లి వస్తున్నారు. ఈ క్రమంలో యువకులు పదుల సంఖ్యలో రైలు ప్రమాదంలో మరణించిన పరిస్థితి ఉంది.

కానరాని పారిశ్రామిక కారిడార్....

ఎన్నికల ముందు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ గ్రౌండ్ లో ఎన్నికల ప్రచార సభను నిర్వహించారు. ఈ సభలో హైదరాబాద్ నుండి వరంగల్ వరకు పారిశ్రామిక కారిడార్ను నిర్మించి నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఇచ్చిన హామీ అలాగే మిగిలిపోయింది. ఇదే జరిగితే వేల సంఖ్యలో



నిరుద్యోగ యువతీ యువ కులు ఉపాధి దొరుకుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారు.

కలగానే మిగిలిపోయిన లెదర్, పార్కు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్....

జిల్లాలో లెదర్ పార్క్ ఏర్పాటు చేస్తానని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. కానీ సంవత్సరాలు గడుస్తున్నా, ప్రభుత్వాలు మారిన నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికిని జిల్లాలో లెదర్ పార్క్ ఏర్పాటు కలగానే మిగిలిపోయింది. దీనికోసం స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో భూసేకరణ కూడా అధికారులు చేశారు. కానీ నేటికీ దాని ఊసే లేనట్టు తెలుస్తుంది. అలాగే జనగామ జిల్లాలోని లింగాల ఘన్పూర్ క్లెం వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కోసం ఓ సేకరణ కూడా చేశారు. కానీ ఆ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శలు ఉన్నాయి. 500 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీని ఒక్క పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయకపోవడం జిల్లా ప్రజలు ఆశలు వదులుకునే పరిస్థితిలో ఉన్నారు.

జిల్లాలో పూర్తి గాని పెండింగ్ ప్రాజెక్టులు...

జిల్లా ప్రజలకు సాగు తాగునీరు అందించాలని గోదావరి ఎత్తిపోతల

పథకం ఫేస్ 1,2,3 ద్వారా జిల్లా ప్రజలకు సాగు, తాగునీళ్లు అందించేందుకు గత ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధం చేశారు. వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఏవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ నేటికీ అవి పూర్తి కాలేదు. జిల్లాలో బచ్చన్నపేట మండలం తోపాటు జనగామ మండలంలో పెంబర్తి షామీర్పేట తదితర ప్రాంతాలలో కాలువలు ఇంకా పూర్తి కాలేదు. అలాగే స్టేషన్ఘన్పూర్ పాలకుర్తి మండలాలలోని చెన్నూరు ఉప్పుగల్లు పాలకుర్తి రిజర్వాయర్లతో పాటు జఫర్గడ్ మండలంలోని వరద కాలువ నిర్మాణం అలాగే ఆగిపోయింది. అలాగే లింగాల ఘన్పూర్ మండలంలోని నవాబుపేట రిజర్వాయర్ కింద కాలువల నిర్మాణం పూర్తి కాలేదు. అలాగే జఫర్గడ్ పాలకుర్తి తదితర మండలాల్లోని కొన్ని గ్రామాలలో భూసేకరణ పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి వేసిన అంచనా రూపాయలు అప్పటికి నేటికి రెండు వంతులయ్యాయి. వీటి నిర్మాణానికి రూప 1000 కోట్లు కేటాయిస్తే తప్ప పూర్తికాని పరిస్థితి ఉంది.

ఇందిరమ్మ ఇండ్లకు మోక్షం లేదు...

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇప్పటికీ మోక్షం లేదు. హిందూ లేని నిరుపేదలు ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న ఏ ఒక్కరికి కూడా ఇప్పటివరకు ప్రభుత్వం ఇల్లు నిర్మాణం చేయలేదు. గత ప్రభుత్వ హయాములో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అలాగే ఉన్నాయి. ఎవరికి కూడా కేటాయింపులు జరగలేదు. ఇల్లు లేని నిరుపేదలకు తమకు వెంటనే ఇళ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు జిల్లా ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. పైన పేర్కొన్న సమస్యలన్నింటినీ స్టేషన్ఘన్పూర్ కు పలు అభివద్ధి కార్యక్రమాలకు ప్రారంభం శంకుస్థాపన కోసం వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ సమస్యలపై దష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లాలో ఎండుతున్న పంటలు ...

జిల్లాలో సాగునీరు అందడం లేదు. భూగర్భ జలాలు పడిపోయి బోరు బావులన్నీ ఎండిపోయాయి. జిల్లాలోని 969 చెరువు కుంటలు నెర్రెలు పారాయి. దీంతో భూగర్భ జలాలు 7.9 మీటర్ల లోతుకు పడిపోయాయి. జిల్లాలో 1,66 లక్షల ఎకరాల్లో వరి పొలం నాటేశారు. ఇందులో 40 శాతం పైగా ఇప్పటికే నీరు లేక వరి పంటలు ఎండిపోయాయి. ప్రాజెక్టుల్లో నీళ్లు లేక బోరు బావుల్లో నీళ్లు లేక పంటలు ఎండిపోయి రైతన్న కన్నీరు పెడుతున్నాడు. ఆత్మహత్యల శరణ్యమని అగమ్య గోచరంగా వారి జీవితం మారింది. దీనికి ప్రభుత్వం ముందుచూపు లేకపోవడమే రైతన్న కన్నీరుకు కారణమని కమ్యూనిస్టు నేతలు చెప్తున్నారు.

ఎండిన పంటలకు రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలి...

జిల్లాలో నీ సాగునీరు అందక ఎండిన పంటలకు ఎకరానికి రూపాయి 50 వేలు నష్ట పరిహారం చెల్లించాలని రైతులతో పాటు రైతు సం ఘాలు, కమ్యూనిస్టు నేతలు డిమాండ్ చేస్తున్నారు. వడ్డీలకు అప్పు తెచ్చి పంటలు ఎండిపోయి తెచ్చిన అప్పులు కట్టలేక అయోమయ స్థితిలో ఉన్నామని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెచ్చిన అప్పులు తీర్చేందుకు ఎండిన పంటలకు ఎకరానికి రూ. 50,000 ప్రభుత్వం చెల్లించాలని అని కోరుతున్నారు. అలాగే ఇప్పటికైనా గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందిస్తే మిగిలిన 60 శాతం పంటలైన చేతికందుతాయని ఆశతో ఉన్నారు. లేకుంటే పూర్తి స్థాయిలో నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హామీలన్నీ అమలు చేయాలి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు కూడా నీరందించాలి. అలాగే తక్షణమే గోదావరి జలాల ద్వారా రిజర్వాయర్లు నింపి చెరువుకుంటలకు నీళ్లు వదిలి పెట్టాలి. పంటలు ఎన్నిన రైతులకు ఎకరానికి రూ. 50,000 నష్టపరిహారం చెల్లించాలి. జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతీ యువ కులకు ఉపాధి కల్పించాలి. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. స్టేషన్ఘన్పూర్ కు ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా ప్రజల పరిష్కారం పట్ల స్పష్టమైన ప్రకటన చేయాలి.

మోకు కనకారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

హోలీ... ఆనందాల కేళి...

- రంగులతో నిండిన ఊరువాడ
- ఉత్సాహంగా పాల్గొన్న యువత నాయకులు అధికారులు
- జనగామలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. జిల్లావ్యాప్తంగా చిన్న పెద్ద అన్న తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకొని ఆనందంలో రంగులతో తడిసిముద్దయ్యారు. హోరెత్తిన యువత నత్యాలు, చిన్నారుల కేరింతలు, పెద్దల శుభాకాంక్షలు వెరిసి రంగులపండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. సహజ రంగులు చల్లుకుంటూ యువత పిల్లలు ఆనందంలో మునిగిపోయారు. శుక్రవారం జిల్లాలోని మండలాలు, గ్రామాలు, జనగామ పట్టణంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద అధికారులు, జర్నలిస్టులు కలిసి రంగుల్లో మునిగితేలారు. అలాగే జనగామ పట్టణంలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ చౌరస్తా,నెహ్రూపార్కు వద్ద హెూలీ సంబర నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషాషేక్, డీసీపీ రాజమహేంద్రనాయక్ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జనగామ మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ పోకల జమునతో పాటు మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

హోలీ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలి : కలెక్టర్


జనగామ కలెక్టరేట్ : హోలీ పండుగ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. హోలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, మీడియా ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆనందోత్సవాలతో రంగుల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒకటి చేసే ఈ హోలీ పండుగ వేడుకలు ప్రజలందరి జీవితాలలో సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ హెూలీ పండుగను జిల్లా ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ వేడుకలో ఆర్డీఓ గోపీరాం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొని కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

వారందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. అనంతరం అలాయ్ బలాయ్ తీసుకొని ధూం ధాంగా సంబరాలు చేసుకున్నారు.

గణేష్ టౌన్ షిప్ లో ఘనంగా హోలీ



జనగామ కలెక్టరేట్ సమీపంలోని గణేష్ టౌన్ షిప్ లో గురువారం హోలీ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. మహిళలు, పిల్లలు, అధికారులు అత్యంత ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో లింగాలఘణపురం ఎస్ఐ బండి శ్రవణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి రామారావునాయక్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకరెడ్డి, కాంట్రాక్టర్లు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జె.సుధీర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కుర్రెముల మోహన్ గౌడ్, కార్యదర్శి కుర్రెముల లక్ష్మణ్ గౌడ్, కోశాధికారి శ్రీకాంత్ గౌడ్, డీలర్ కోతి వెంకన్న గౌడ, తరిగొప్పుల మాజీ జెడ్పిటిసి వెంకటరెడ్డి, మాధవ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ గౌడ్, జర్నలిస్టు మారగోని సిద్దయ్య గౌడ్, కొండపల్లి నరసింహారావు, దోస్తు చిట్టి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, జె.మల్లేశం, కాలనీ మహిళలు జొన్నుతల లత రెడ్డి, కుర్రెముల లత గౌడ్, మారగోని సునంద గౌడ్, సుజాత గౌడ్, రేణుక గౌడ్, ఉష, అనిత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల : హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో యువకులు మహిళలు వృద్ధులు అనే తేడా లేకుండా రంగులు పూసుకొని హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



లింగాలఘనపురం : మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో గురువారం రాత్రి కాముడి దహనం కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజులు చిన్నారులు కొలాటం , ఆటలు పాటలు చేపట్టి చివరి రోజు కాముడి దహనం కార్యక్రమాలు నిర్వహించారు. పూర్ణిమి సందర్భంగా హెూలీ పండుగ వేడుకలు చిన్న పెద్ద భేదాలు లేకుండా రంగులు చల్లుకుంటూ అంగరంగవైభవంగా హెూలీ పండుగ జరుపుకున్నారు.



పాలకుర్తి : హెూలీ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మండలంలో హెూలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పోలీస్ స్టేషన్లో సిఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, మేకల లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్ లతోపాటు విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, మహిళలు, చిన్నారులు హెూలీ వేడుకల్లో నిమగ్నమయ్యారు. రంగులను చల్లుకుంటూ హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. హెూలీ వేడుకల్లో పాల్గొన్న ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సీపీఐ(ఎం) సాధించిన ప్రభుత్వ భూమిలో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-జఫర్‌గడ్

సీపీఐ(ఎం) పార్టీ ప్రజా ఉద్యమాల ద్వారా సాధించిన కోనాయిచలం ప్రభుత్వ భూమిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించనుండడం అభినందనీయం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. మండలంలోని తిమ్మంపేట-జఫర్‌గడ్ ప్రధాన రహదారి పక్కన గల కోనాయిచలం పరిధిలో సర్వేనెంబర్ 161లో 26-20 ఎకరాల ప్రభుత్వ భూమిని నాటి అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కంచే చేనుమేసిన చందంగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు అక్రమంగా కొనాయిచలం భూములను కాజేశారు. కోనాయిచలం గ్రామ శివారులో 161 సర్వేనెంబర్‌లో అక్రమ పట్టాలను వెంటనే రద్దుచేసి ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలను నడిపింది. ఆ భూమిని కాపాడుకునేందుకు పేదలచే గుడిసెలు వేయించింది వివిధ పత్రికల్లో పెద్ద ఎత్తున కథనాలు కూడా వచ్చాయి. సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాల ఒత్తిడి ఫలితంగా నాటి జిల్లా కలెక్టర్ దేవసేన విచారణ జరిపించి ప్రభుత్వ భూమి అని నిర్ధారించి రెవెన్యూ అధికారులతో హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేశారు. నాడు సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాల ఫలితంగా కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి దక్కిందన్నారు. నేడు ఆ ప్రభుత్వ భూమిలో రూ.200 కోట్లతోయంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బడుగు బలహీన వర్గాల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యనందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుండడం హర్షణీయమని రాపర్తి రాజు అన్నారు.

ఇటీవల జనగామ జిల్లా పర్యటనలో భాగంగా సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ వచ్చిన సందర్భంగా కోనాయిచలం ప్రభుత్వ భూములను కూడా సందర్శించి పార్టీ నాయకత్వాన్ని అభినందించినట్లు తెలిపారు. జిల్లాలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు సీపీఐ(ఎం) ఉద్యమాలు నిర్వహిస్తుందని పార్టీ ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వ భూములు కాపాడబడుతున్నట్లు చెప్పడానికి నిదర్శనం అని రాపర్తి రాజు అన్నారు.

గోబెల్స్ ప్రచారానికి గురువు కడియం

నవతెలంగాణ-లింగాలఘణపురం

అబద్దాలను ప్రచారం చేయడంలో నీతిమాలిన విలువల్లేని రాజకీయ నాయ కుడు కడియం శ్రీహరి అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో కడియం శ్రీహరికి ఏమైనా రాజకీయ నైతిక విలువలు ఉంటే బీఆర్ఎస్ కార్యకర్తలకు చెమట చుక్కల నుండి లభించిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలని సవాల్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల కో-ఆర్డినేటర్ గండియాదగిరి, నాయకులు చౌదరిపల్లి శేఖర్, ఏదునూరి వీరయ్య, కరుణాకర్, నల్ల రాహుల్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం మార్చి 15, 2025
www.navatelangana.com



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ వర్ధంతి

నవతెలంగాణ-గార్ల

అనేక మంది శ్రమను అతికొద్ది మంది చట్ట రీత్యా దోచుకోవడంతో శత సహస్ర కోటీశ్వరులుగా కాగలుగుతారనే పరమ సత్యం చాటి చెప్పి సిద్ధాంత రూపం ఇచ్చిన దోపిడీ మార్గ దార్శనికుడు, కమ్యూనిజం పితామహుడు కారల్ మార్క్స్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు.విప్లవ తాత్వికుడు,విముక్తి మార్గ దార్శనికుడు కారల్ మార్క్స్ వర్ధంతిని సీపీఐ(ఎం) అధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలవాల సత్యవతి మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నడిచిన చరిత్ర అంత వర్గ పోరాటాల చరిత్రే నని తేల్చి చెప్పిన విప్లవ తాత్వికుడు మార్క్స్ అని అన్నారు.మండల కార్యదర్శి అలవాల సత్యవతితో కలిసి మార్క్స్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.రామకృష్ణ, ఎస్.నాగరాజు, టి.నాగేశ్వరరావు, శ్యామ్, కె.సుజాత, టి.నాగమణి, ఎస్. ఉమావతి తదితరులు పాల్గొన్నారు.



దాసరి మల్లయ్య సేవలు మరువలేనివి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి మల్లయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. దాసరి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఝాన్సీరెడ్డి శుక్రవారం సందర్శించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం దాసరి మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ దాసరి మల్లయ్య తొర్రూరు ఉప సర్పంచ్‌గా, డిసిసి ప్రధాన కార్యదర్శిగా, పిఎసిఎస్ వైస్‌చైర్మన్, చైర్మన్‌గా, పిసిసి సభ్యులుగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి అనేకమంది యువకులను ప్రోత్సహించారని, ప్రజా సేవలు అందించిన వ్యక్తి దాసరి మల్లయ్య అని కొనియాడారు. తొర్రూరులో దాసరి మల్లయ్య విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, పెదగాని సోమయ్య, పెరటి యాకూబ్‌రెడ్డి, అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి,దొంగరి శంకర్, బిక్షంగౌడ్, గంజి ప్రసాద్‌రెడ్డి, కిషన్‌యాదవ్, దేవేందర్‌రెడ్డి, జలీల్, రమేష్‌గౌడ్, అల్లం చిన్నకోటయ్య, కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : పాలకుర్తి నియోజకవర్గంలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తండ్రి సుంచు రాములు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఝాన్సీరెడ్డి శుక్రవారం సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి మతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి అందేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంచు రాములు మృతి బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, నాయకులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, చెవిటి సధాకర్, ప్రసాద్ రెడ్డి, గంజి దేవేందర్ రెడ్డి, కిషన్ యాదవ్, రావుల కిషన్ రెడ్డి, తోట అశోక్, సాయి మల్లు, కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవం

ఉల్లేపల్లి మల్లికార్జున ఆలయంలో

అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఉల్లేపల్లి గుట్టపై మల్లికార్జునస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మల్లికార్జునస్వామి కల్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, భక్తుల జయజయ ధ్వానులు, వేద మంత్రోచ్చారణ నడుమ తాళిబొట్టు ధారణ.. తలంబ్రాల పర్వంతో పరమేశ్వరుడి కల్యాణం వేడుకగా సాగింది. ఆలయ వంశపారంపర్య నిర్వాహకులు రామడుగు అచ్యుత్రావు, సునిత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణ వేడుకలు భక్తజనం మధ్య కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణ, వేలాది మంది భక్తులు తన్మయత్వంతో చేసిన శివనామ స్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. కల్యాణ మహోత్సవంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాకారాలు కొబ్బరి, మామిడాల తోరణాలు, వివిధ రకాల పూలతో అందంగా అలంకరణ చేయడంతో భక్తులను ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.



భద్రాద్రి రాముల వారి సన్నిధికి తలంబ్రాలు

నవ తెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో గోటితో వలిచిన తలంబ్రాలను శుక్రవారం మహిళలు భద్రాద్రి రాముల వారి సన్నిధికి తీసుకెళ్లారు. గత 15 రోజులుగా రామాలయంలో మహిళలు కోటి తళంబ్రాలను గోటితో వలిచి ఆ తళంబ్రాలను కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు, మహిళలు భద్రాచలం సీత రామచంద్ర స్వామి వారి ఆలయంలో అధికారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సుదర్శన చార్యులు, మహిళలు పాల్గొన్నారు.

పశువుల తాగునీటి ఎద్దడికి చర్యలు చేపట్టాలి

-తాగునీటి కోసం అల్లాడుతున్న మూగజీవాలు

నవతెలంగాణ-గార్ల



తీవ్రమైన వేసవి రాకముందే మూగ జీవాలు త్రాగునీటి కోసం అల్లాడు తున్నాయి. ఇప్పటికే మండలంలోని పలు చెరువులలో నీరుపూర్తిగా అడుగంటాయి. మండలంలో నాల్గవ అతిపెద్ద చెరువుగా చెప్పుకునే అప్ప సముద్రం చెరువులో పూర్తిస్థాయిలో నీరు అడుగంటి పోవడంతో పశువులు, గొర్రెలు, మేకలు త్రాగునీటి కోసం అల్లాడుతున్నాయి.అధికారుల పర్యవేక్షణ కొరవడి చెరువు సమీపంలో రైతు లు యాసంగి వరి పంటలు వేసి మోటార్‌ల ద్వారా సాగునీటిని విచ్చల విడిగా వాడుకోవడం ద్వారా పశువుల త్రాగునీటికి కష్టాలు వచ్చాయని పశువుల పెంపకందార్లు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువు లలో చేపలు పట్టడానికి కొందరు, వరి పంటలకు అక్రమంగా మోటార్ లు పెట్టుకోకుండా నిఘా ఏర్పాటు చేయాలని పశువుల పెంపకందార్లు, రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

అంబరాన్నంటిన హోలీ సంబురాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ సబ్ జైల్లో హోలీ సంబురాలు ఘనంగా జరిగాయి. జైలర్ మల్లెల శ్రీనివాసరావు, సిటిజన్ ఫోరమ్ జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జైలర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషిలో ఉన్న రాక్షస ప్రవృత్తిని దహనం చేస్తూ ప్రేమాఆప్యాయతలతో జరుపుకునే హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. మనిషిలో దాగివున్న నేరప్రవృత్తి అంతమై నేర అవినీతి రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. హోలీ పండుగ పరమార్ధం కూడా ఇదే అన్నారు. అనంతరం జైల్లో మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది సిరిప్రసాద్, చీర వెంకన్న, జితేంద్ర ప్రసాద్, జైపాల్‌రెడ్డి, విజయ్, మురళి, పోషిని జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



బయ్యారం : మండలంలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తీరొక్క రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధాన కూడళ్లలో డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి నృత్యాలు చేశారు. ఇక చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హోలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. యువకులు డప్పు చప్పుళ్లతో వీధుల్లో తిరుగుతూ హోలీ వేడుకలు నిర్వహించారు. హోలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



మరిపెడ : మండలంలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు వృద్దులు పిల్లలతో సహా యువకులు ఎన్నడూ లేనివిధంగా ఈసారి హోలీని ఘనంగా జరుపుకోవడం విశేషం. మండలంలోని వివిధ గ్రామాలలో స్త్రీ పురుష భేదం లేకుండా యువతి యువకులు ఒకనికొకరు హోలీ రంగులు చల్లుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు, జర్నలిస్టులు, మహిళలు, చిన్నారిలు హెూలీ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లలిత, శ్రావణి, ఉష, మాధవి, పావని, రవి, తో పాటు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడ : మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలందరూ మతాలకతీతంగా హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాజకీయ నాయకులు, అధికారులు, అనధికారులు, మహిళలు యువత యువకులు, కాలుష్య రహిత సహజ రంగులతో హోలీ సంబరాలు జరిగాయి.

తొర్రూరు : పట్టణంలో ప్రజలు ఆనందోత్సాహాల మధ్య పోలీస్ సంబరాలు



జరుపుకున్నారు. పరస్పరం రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని సందడి చేశారు. ద్విచక్ర వాహనంపై కాలనీలో తిరుగుతూ కనిపించినవారందరికీ రంగులు పూసి పండుగ శుభ్కాకాంక్షలు తెలియజేశారు. పోలీసు అధికారులు, లైన్స్‌క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, పిల్లలు వేడుకల్లో పాల్గొన్నారు.

పట్టణ కేంద్రంలోని సరూర్‌నగర్‌లో వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, శ్రీనివాస్ గుడిగంటి, పల్లెయాక మల్లయ్య, గుగులోతు వెంకన్న, వెంకటరాజ్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తపస్ ఆధ్వర్యంలో..

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా హోలీ వేడుకలను ఆనందోత్సవాలతో జరుపు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారిలో అరిషడ్వర్గాలైన కామ(కోరికలు), క్రోధ,లోబ, మోహ,మద,మాత్సర్యాలలో మొదటిదైన కోరికల దహనమే కామ దహనమని, అనంతరం మనసు పొందే ప్రశాంతత,ఆనందమే హోలీ పండుగ లోని పరమార్థమని అందుకే ఒకరికొకరు రంగులు చల్లుకుని ఆనందాన్ని తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో బుధారపు పథ్వీరాజ్ , గుజరాతి శివకుమార్,మెరుగు రమేష్ ఆకోజు అరుణ్ కుమార్, రంజిత్ కుమార్, తెమడ హరిబాబు, గుజరాతి శివకుమార్, అమరగొండ మహేందర్, కొండ సుధాకర్,గూగులోత్ వెంకన్న,, వీరేశం, బాల లింగం,లక్ష్మణ్, భోగ నవత, ధనలక్ష్మి, మమత,రశ్మిత, తపస్ జిల్లా మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పెద్దవంగర : మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే యువతీయువకులు, విద్యార్థులు రంగులతో వీధుల్లో కలియ తిరుగుతూ, ఒకరికి ఒకరు రంగులు పూసుకున్నారు. రంగు నీళ్లు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ.. ఆనందంగా గంతులు వేశారు. గ్రామాల్లోని వీధులు రంగులమయం అయ్యాయి. నాయకులు, పోలీసులు, జర్నలిస్టులు ఒకరికొకరు రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



గార్ల : మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో యువకులు, మహిళలు, చిన్నారులు కుల,మత బేధాలు లేకుండా హోలీ పండుగ వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే వివిధ రకాలతో కూడిన రంగులను చేతపట్టుకొని పేద,ధనిక,మధ్య తరగతి అనే భావం లేకుండా ఒకరినొకరు పూసుకుంటూ, నీళ్ల చల్లుకుంటూ వేడుకలను జరుపుకున్నారు. కాగా పలు గ్రామాలలో మహిళలు సైతం పురుషులతో సమానంగా రంగులు పూసుకొని హోలీ వేడుకలను జరుపుకొని ఆనందం వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం లాగానే స్థానిక సురేఖ మెడికల్ షాపు యజమాని కమాల్‌కుమార్ అగర్వాల్ అధ్వర్యంలో కాముని దహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



తొర్రూర్ రూరల్ : మండలంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరికొకరు రంగులు చల్లుకొని సందడి చేశారు. ద్విచక్ర వాహనాలపై రోడ్లపై తిరుగుతూ కనిపించినవారందరికీ రంగులు పూసి పండుగ శుభ్కాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాలనీవాసులు కొరవి సుధాకరాచారి, ఎల్లాగౌడ్, వెంకన్న శోభన్ గౌడ్, శేఖర్, రవి, కుమార్, వెంకట సోములు ు పాల్గొన్నారు.

అభయమేదీ..?

అభయ హస్తం ఫింఛన్ కోసం వృద్దుల నిరీక్షణ

నవతెలంగాణ బయ్యారం

స్వయం సహాయక సంఘాల మహిళలకు అభయహస్తం ఫింఛన్లు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అభయహస్తం ఫెంఛన్లు సక్రమంగా రావడం లేదని వృద్దాప్యపు మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొలుత అరకొరాగా వచ్చిన అభయ హస్తం ఫెంఛన్‌లు అప్పటి నుంచి రాకుండా పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో అభయ హస్తం ఫించన్లు గంధరగోళంలో కొట్టు మిట్టాడుతుంది. స్వయం సహాయక సంఘాల మహిళలకు వృద్ధాప్యంలో ఓ ఆసరాగ అభయ హస్తం పథకంను అప్పటి ముఖ్యమంత్రి కె. రోశయ్య 1 నవంబర్ 2009లో ఉమ్మడి రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ప్రారంభించారు. ఆరవై సంవత్సరాలు దాటిన తర్వాత స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు కనీసంగ 500 రూపాయాలు గరిష్ఠంగా 2200 రూపాయాలు ప్రతి నెల ఫెన్షన్‌గా అందించే దిశగా ఈ అభయహస్తంను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం భారత జీవిత భీమా సంస్థతో కలిసి ఈ పథకాన్ని అమలు చేస్తోంది. అభయ హస్తం స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు చాలా సహయకారిగా వుంటుందని, ప్రతి సభ్యురాలు రోజుకు 1 రూపాయి చెల్లిస్తే దానికి ప్రభుత్వం మరో రూపాయి జోడిస్తుంది. స్వయం సహాయక సంఘాల మహిళలకు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు బిడ్డల నిర్లక్ష్యానికి గురైనపుడు వారికి ఆసరాగా అభయహస్తం పథకంను ప్రారంభించడం జరిగింది. ఆసరా లేక అభయ హస్తం రాక వృద్దులు పింఛన్ల కోసం పదరాని పాట్లు పడుతున్నారు. వృద్దుల ఆసరాకు అభయం లేకుండా పోయింది. ప్రారంభంలో అందిన ఫించనే తప్ప ఇప్పటి వరకు కూడా వాటి జాడ కనిపించకుండా పోయింది. మహిళా సంఘాలలో 60 ఏళ్ల నిండిన వృద్దులకు అందించనున్న అభయహస్తం ఫింఛన్లు అర్ధాం తరంగా సంవత్సరాలు పాటు నిలిచి పోతున్నాయి. నిరుపేద మహిళలకు నెలల తరబడి ఎదురు చూపులే మిగులుతున్నాయి. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ వృద్దులైన మహిళలు విసిగిపోతున్నారు. రోజువారి ఖర్చులు తీర్చుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. ఎలాంటి ఆసరా లేక అప్పుల పాలవుతున్నారు. బయ్యారం మండలంలో వందల మంది ఈ పథకానికి లబ్దిదారులైన వృద్దుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. అటు అసరా ఫించను అందక ఇటు అభయహస్తం ఫించను రాక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు.



ఎదురు చూపులు ఇంకెన్నాళ్ళు..?

వృద్ధాప్యంలో ఆసరా ఉంటుందని 2009లో ప్రతిష్టాత్మకంగా మహిళల కోసం అభయహస్తం పథకాన్ని ప్రారింభించడం జరిగింది. స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండి 18 నుంచి 60 ఏళ్ల నిండిన వారు ఈ పథకానికి అర్హులు. ప్రతి సభ్యురాలు ఏటా రూ. 365 చెల్లించాల్సి ఉంటుంది. 60 ఏళ్ల నిండిన వృద్దురాలికి ప్రతి నెలా రూ. 500 ఫింఛను అందజేస్తారు. 2009 నుంచి 2013 వరకు మాత్రమే లబ్దిదారులు ఏడాది ప్రీమియం చెల్లించి నిలిపివేశారు. ఈ పథకం కొనసాగింపుపై స్పష్టత లేకుండా పోతుంది. ఫింఛను ఇవ్వనప్పుడు తాము కట్టిన ప్రీమియం డబ్బులు తిరిగి చెల్లించాలని వృద్దులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

లబ్దిదారులకు బీమా సౌకర్యం

తక్కుల ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనాలు ఉండడంతో పలువురు మహిళలు 2009లో ప్రారంభమైన అభయహస్తం పథకంలో చేరారు. ప్రతి ఏటా రూ.365 చెల్లిస్తే బీమా సౌకర్యం కల్పించారు. సాధారణ మరణానికి రూ.30వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.75వేలు పరిహారం అందజేస్తారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు నాలుగేండ్లు సంవత్సరానికి 1200 చెల్లిస్తారు. అధిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని, భవిష్యత్‌కు భరోసానిచ్చేలా ఉండటంతో అధిక సంఖ్యలో మహిళలు అభయహస్తం పథకంలో చేరారు. ఈ పథకం సక్రమంగా కొనసాగకపోవడంతో మహిళలు ప్రీమియం చెల్లించడానికి వెనుకడుగు వేస్తున్నారు. కట్టిన డబ్బులు చెల్లించాలని మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఎమ్మెల్సీగా నామినేషన్ వేసి ఏకగ్రీవంగా గెలుపొందిన ఎమ్మెల్సీలను ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్‌నాయక్ అభినందించారు. శుక్రవారం ఎమ్మెల్సీలు ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్‌కు ధన్యవాదాలు తెలిపిన నూతన ఎమ్మెల్సీలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ ప్రభుత్వ సూచనలు సలహాల మేరకే ప్రభుత్వ పరిపాలనలో భాగస్వామ్యం అవుతామని నూతనంగా ప్రకటించారు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని హనుమంతుని బజారుకు చెందిన ఇద్దరు యువకులు కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన విషాద సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక హనుమంతుని బజార్‌కు చెందిన బండి ఉపేందర్,బోళ్ల వీరన్నలు బతుకు తెరువు నిమిత్తం గత రెండు-మూడు నెలల క్రితం సుతారి కూలీ పనుల నిమిత్తం కొత్తగూడెం వెళ్లారు. ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై వస్తుండగా కారు ఢీ కొని తీవ్రమైన గాయాలు కాగా వెంటనే స్థానికులు అంబులెన్స్‌లో కొత్తగూడెంలోని ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాదం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.